క్లుప్తంగా

లబ్ధిదారులకు రెండో విడత గొర్రెల పంపిణీ



మాక్లూర్: మండలంలో గురువారం పలువురు లబ్ధిదారులకు రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మండల పశువైద్యాధికారులు కిరణ్ దేశ్‌పాండే, ఉమా సహేర్‌లు గొర్రెలను పంపిణీ చేశారు. సర్పంచ్‌లు ఎనుగంటి శంకర్‌గౌడ్, అశోక్‌రావు, కార్పొరేటర్ రాయ్‌సింగ్, ఎంపీటీసీ గోవూరు ఒడ్డెన్న, ఉపసర్పంచ్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు దుస్తులు..



వర్ని: మోస్రా మండలంలోని చింతకుంట వృద్ధాశ్రమంలో గురువారం మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు పిట్ల శ్రీరాములు తన జన్మదినం సందర్భంగా వృద్ధులకు దుస్తులను పంపిణీ చేశారు. అలాగే వృద్ధులకు రాఖీ కట్టి, పండ్లు పంపిణీ చేశారు. నాయకులు హనుమంత్‌రెడ్డి, వంగ సాయగౌడ్, అశోక్‌రెడ్డి, మేకల దేవేందర్, నాగుల స్వామి పాల్గొన్నారు.

విద్యార్థులకు బుక్స్..

బాల్కొండ: మండలంలోని కిసాన్‌నగర్‌లోని నచికేత ఆశ్రమంలో గురువారం విద్యార్థులకు రోటరీ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ ఆధ్వర్యంలో నోటు పుస్తకాలు, పెన్నులను పంపిణీ చేశారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా పులిహోరా, స్వీట్లు పంచి పెట్టారు. క్లబ్ అధ్యక్షుడు గోపి కృష్ణ, సభ్యులు తులసి, లక్ష్మీనారయణ, చరణ్‌రెడ్డి, శశిధర్, తదితరులు పాల్గొన్నారు.

నియామకం



భీమ్‌గల్: పట్టణ యూత్ కాంగ్రెస్ మైనారిటీ అధ్యక్షుడిగా షేక్ అహ్మద్, ఉపాధ్యక్షుడిగా షేక్ జుబేర్ గురువారం నియమితులయ్యారు. ఈ సందర్భంగా వారికి మండల నాయకులు నియామకపత్రాలు అందజేశారు. యువజన కాం గ్రెస్ అధ్యక్షుడు నాగేంద్ర బాబు, అక్షయ్, ఎన్ఎస్‌యూఐ జిల్లా కార్యదర్శి రహ్మాన్, షేక్ లతీఫ్, సుఫీయన్ లు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి మారథాన్‌కు ఎంపిక



వేల్పూర్: మండల కేంద్రానికి చెందిన గుగ్గిలం అశోక్ జాతీయ స్థాయి మారథాన్ పోటీలకు ఎంపికయ్యాడు. దీంతో గురువారం చేయూత ఫౌండేషన్ సభ్యులు వేల్పూర్‌లో ఆయనను సన్మానించి జ్ఞాపిక అందజేశారు. ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

కరాటేలో విద్యార్థి ప్రతిభ



నందిపేట్(ఆర్మూర్): మండలంలోని జోర్‌పూర్ గ్రామానికి చెందిన 9వ తరగతి విద్యార్థిని అనన్య కరాటేలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బ్లాక్ బెల్టు సాధించింది. ఈ సందర్భంగా కరాటే మాస్టర్ వెంకటేష్ గురువారం మాట్లాడుతూ.. ఆత్మరక్షణ, భద్రత కోసం కరాటే నేర్చుకోవడం ఉత్తమమన్నారు. కార్యక్రమంలో గాండ్ల లింగం, శెట్టిరాజు పాల్గొన్నారు.

ఘనంగా దినేష్ కులాచారి జన్మదిన వేడుకలు



డిచ్‌పల్లి: డిచ్‌పల్లి మండలంలోని మానవతా సదన్‌లో గురువారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, నిజామాబాద్ రూరల్ ఇన్‌చార్జి దినేష్ కులాచారి తన జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన సదన్ పిల్లల మధ్య కేక్‌కట్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాఖీపౌర్ణమి



డిచ్‌పల్లిలోని మానవత సదన్‌లో..



నగరంలోని బాలసదన్‌లో బాలబాలికల మధ్య రాఖీ పండుగ జరుపుకుంటున్న రోటరీ సభ్యులు



సిరికొండలో..



బ్రాహ్మణ్‌పల్లిలో పూజలు చేస్తున్న పద్మశాలీలు

సాక్షి నెట్‌వర్క్, నిజామాబాద్: సోదరసోదరీమణుల అనురాగానికి ప్రతీకగా నిలిచే రాఖీపౌర్ణమి వేడుకలను నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో గురువారం ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సోదరీమణులు తమ సోదరులకు రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించారు. అనంతరం సోదరులు తమకు తోచిన కట్నకానుకలను అందజేశారు. నగరంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బీసీ మహిళా సంఘం జిల్లా కన్వీనర్ శ్రీలత జిల్లా నాయకులకు రాఖీలు కట్టారు. సుభాష్‌నగర్ బాలసదన్‌లో రోటరీ క్లబ్ సభ్యులు రాఖీ పండుగను జరుపుకున్నారు. ఈసందర్భంగా పిల్లలతో రోటరీ సభ్యులు రాఖీ కట్టించుకుని వారికి మిఠాయిలు, స్టేషనరీలను పంచిపెట్టారు. జిల్లా పోలీస్ కమిషనర్ కార్యాలయంలో డిప్యూటీ పోలీస్ కమీషనర్ జయ్‌రామ్, పరిపాలన అధికారి శ్రీనివాస్, ఆఫీస్ సూపరింటెండెంట్‌లు శంకర్, గోవింద్, ఆఫీస్ సిబ్బందికి రాఖీలు కట్టారు. నగరంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ప్రజలకు రాఖీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా తన సోదరి శారదతో బాజిరెడ్డి గోవర్ధన్ రాఖీ కట్టించుకున్నారు. నగరంలో ఇందల్వాయి జెడ్పీటీసీ సుమనా రవిరెడ్డి తన సోదరుడు లోక ప్రవీణ్‌రెడ్డికి రాఖీ కట్టి మిఠాయి తినిపించారు. నగరంలోని బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ నివాసంలో పలువురు మహిళలు ఆయనకు రాఖీలు కట్టారు. డిచ్‌పల్లిలోని మానవత సదన్‌లో అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య (ఏఐఎఫ్‌డీఎస్) ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. పలు మండలాల్లో పద్మశాలీలు, బ్రాహ్మణులు జంధ్యాల పూజలు నిర్వహించి, జంధ్యం ధరించారు. అలాగే మార్కండేయుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



నగరంలో సోదరుడికి రాఖీ కడుతున్న ఇందల్వాయి జెడ్పీటీసీ సుమన





ధర్పల్లిలో సోదరుడికి రాఖీ కడుతున్న ఎంపీపీ సారిక.. నగరంలో జెడ్పీచైర్మన్ విఠల్‌రావు నివాసంలో..





మంచాల జ్ఞానేందర్‌కు రాఖీ కడుతున్న బ్రహ్మకుమారీలు.. ధన్‌పాల్‌కు రాఖీ కడుతున్న మహిళ..



బీసీ సంఘాల నాయకులకు..







కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంత్‌కు.. అదనపు కలెక్టర్ యాదిరెడ్డికి.. అడిషనల్ డీసీపీ జయరాంకు రాఖీ కడుతున్న సునీత బహెన్ జీ





డిప్యూటీ పోలీస్ కమిషనర్‌కు రాఖీ కడుతున్న మహిళలు.. నగరంలో జంధ్యం ధరిస్తున్న పద్మశాలీలు



నగరంలోని మార్కండేయ ఆలయంలో యజ్ఞం

రాష్ట్ర ప్రభుత్వ పథకాలు దేశానికి ఆదర్శం

- రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్
- లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ





ధర్పల్లిలో చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే.. మోపాల్‌లో ప్రొసీడింగ్ పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే

ధర్పల్లి: రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని ఆర్టీసీ చైర్మన్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. మండల కేంద్రంలోని కల్యాణ మండపంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో 117 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. అలాగే వివిధ గ్రామాలకు చెందిన కమ్యూనిటీ భవనాల నిర్మాణానికి నిధుల ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు. అనంతరం రేకులపల్లి, హొన్నాజిపేట్ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాలను ఎమ్మెల్యే అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజలను ఆర్థికంగా ఆదుకునేందుకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే సమక్షంలో హొన్నాజీపేట్ గ్రామానికి చెందిన 92 మంది ఎస్సీ కమ్యూనిటీ చెందిన యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాను కప్పి ఆహ్వానించారు. జడ్పీటీసీ బాజిరెడ్డి జగన్, ఎంపీపీ సారిక హనుమంతు రెడ్డి, మండల అధ్యక్షుడు మహిపాల్ నాయకులు రాజ్ పాల్ రెడ్డి, శేఖర్ సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

మోపాల్ మండలంలో..

మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలకేంద్రంలోని కుర్మ సంఘం భవనానికి రూ.10లక్షలు మంజూరు పత్రాన్ని గురువారం ఆర్టీసీ చైర్మన్, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ సంఘ సభ్యులకు అందజేశారు. ఈసందర్భంగా బాజిరెడ్డి మాట్లాడుతూ.. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో కుల సంఘాలు, గ్రామాల్లో అభివృద్ధి పనులకు ఎస్‌డీఎఫ్ ద్వారా రూ.15కోట్లు సీఎం కేసీఆర్ మంజూరు చేశారని తెలిపారు. మాజీ ఎంపీటీసీ దండు నర్సయ్య, నాయకులు గోవర్ధన్, తిరుపతి, సతీష్ రెడ్డి, సంతోష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అర్హులను ఓటరుగా నమోదు చేయాలి

డొంకేశ్వర్(ఆర్మూర్): 18ఏళ్లు నిండిన అర్హులైన వారిని గుర్తించి, ఓటరుగా నమోదు చేయాలని తహసీల్దార్ రవీందర్ నాయక్ బీఎల్వోలకు సూచించారు. మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో గురువారం కొత్త ఓటర్ల నమోదుపై సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. బీఎల్వోలు తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాల్లో ఇంటింటికీ తిరిగి అర్హులైన వారిని గుర్తించి టెన్త్, ఆధార్ జిరాక్స్ కాపీలను తీసుకుని ఫారం-6లో ఓటరుగా నమోదు చేయాలన్నారు. తప్పుల్లేని ఓటరు జాబితాను తయారు చేయాలని సూచించారు. సర్వే ఆధారంగా ఇప్పటి వరకు 105 మందిని కొత్త ఓటర్లుగా గుర్తించామన్నారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అన్నపూర్ణ, బీఎల్వోలు ఉన్నారు.

మారిన పోలింగ్ కేంద్రాల నంబర్లు

ఆర్మూర్ నియోజకవర్గంలో పోలింగ్ కేంద్రాలు పెరిగాయి. ఈసందర్భంగా డొంకేశ్వర్ మండలంలోని పోలింగ్ కేంద్రాల నంబర్లు మారాయి. మండలంలో మొత్తం 13 గ్రామాలు కలిపి 19 పోలింగ్ కేంద్రాలున్నాయి. మొన్నటి వరకు పోలింగ్ కేంద్రాలకు 111 నుంచి 129 వరకు నంబర్లు ఉండేవి. ప్రస్తుతం వాటి నంబర్లు 114 నుంచి 132 వరకు మారాయి.



బీఎల్వోలతో మాట్లాడుతున్న అధికారులు

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి



నిజామాబాద్‌నాగారం: ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని, వెంటనే వారి సమస్యలను పరిష్కరించాలని తెరవే జిల్లా అధ్యక్షుడు ప్రేమ్‌లాల్ పేర్కొన్నారు. వినాయక్‌నగర్‌లోని సంఘ కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడారు. వినతిపత్రాల ద్వారా సమస్యలను విన్నవించినా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. వెంటనే సమస్యలు పరిష్కరించాలని కోరారు. సంఘ సభ్యులు లక్ష్మన్, అనిత తదితరులు ఉన్నారు.

పీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

ఆర్మూర్‌టౌన్: పట్టణంలో గురువారం బీజేపీ నాయకులు పీఎం నరేంద్రమోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించి టపాసులు కాల్చారు. కేంద్ర ప్రభుత్వం వంటగ్యాస్‌పై రూ. 200, ఉజ్వల యోజన పథకం కింద సిలిండర్ పొందిన వారికి రూ. 400 తగ్గించడంతో వారు హర్షం వ్యక్తం చేశారు.

ఆధ్యాత్మికం..

సప్తభజన ప్రారంభం



సిరికొండ: మండల కేంద్రంలోని లొంకరామలింగేశ్వరస్వామి ఆలయంలో గురువారం భక్తులు సప్తభజన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆలయంలో అర్చకులు నాగరాజుశర్మ ప్రత్యేక పూజలు చేశారు. సప్తభజన వారంరోజుల పాటు కొనసాగుతుందని భక్తులు తెలిపారు. సర్పంచ్ రాజారెడ్డి, భజన కమిటీ సభ్యులు సాంబయ్య, రాములు, శేఖర్, గంగాధర్, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బలరామ జయంతి

సుభాష్‌నగర్: నగరంలో గురువారం అంతర్జాతీయ శ్రీ కృష్ణ చైతన్య ఇందూరు ఆధ్వర్యంలో బలరామ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా బలరామ కృష్ణుడికి సంఘ సభ్యులు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఇందూరు ఇస్కాన్ అధ్యక్షుడు శ్రీ రామనందరాయ్ దాస్ ప్రభు జీ మాట్లాడుతూ.. కలియుగంలో హరి నామ సంకీర్తనమే భక్తులకు మార్గదర్శనమని, మనుషుల్లో ఉన్న కలుషిత కల్మ మొక్కలను తొలగించుకుని భక్తి మార్గంలో నడవడం మంచిదని ప్రవచించారు. డాక్టర్ రాఘవ కృష్ణ నిత్యానంద ప్రభు, బలరాం ప్రభు, రాజ్‌కుమార్ ప్రభు, స్వామి యాదవ్, రఘుపతి గౌడ్, అశోక్‌కుమార్, భక్తులు పాల్గొన్నారు.



గిరిజనుల సాంస్కృతిక పండుగ తీజ్





కొటాల్‌పల్లిలో తీజ్ వేడుకల్లో పాల్గొన్న అరికెల నర్సారెడ్డి.. సారంగాపూర్‌లో కాంగ్రెస్‌లో చేరుతున్న నాయకులు

ధర్పల్లి: గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలను పాటిస్తూ ప్రకృతిని ఆరాధిస్తూ గొప్పగా జరుపుకునే పండుగ తీజ్ అని మాజీ ఎమ్మెల్సీ, కాంగ్రెస్ నాయకుడు అరికెల నర్సారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కొటాల్‌పల్లి గ్రామంలో గురువారం ప్రజలు తీజ్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజనులు జగదాంబ దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేడుకల్లో మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గిరిజనులతో కలిసి ఆయన నృత్యాలు చేశారు. అనంతరం యువతులు గోధుమ బుట్టలను నెత్తిన పెట్టుకొని ఊరేగింపు నిర్వహించి, సమీపంలోని చెరువులో నిమజ్జనం చేశారు. మండల అధ్యక్షుడు ఆర్మూర్ బాలరాజ్, నాయకులు బండారి నరేష్,నర్సయ్య, శ్రీధర్ గౌడ్, సుభాష్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపును ఎవరు అపలేరు..

నిజామాబాద్ రూరల్: కాంగ్రెస్ గెలుపును ఎవరు ఆపలేరని మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి స్పష్టం చేశారు. మండలంలోని సారంగాపూర్ గ్రామంలో గురువారం ఆయన గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రజలకు కాంగ్రెస్ పథకాలను వివరించారు. అలాగే పలువురు యువకులు ఆయన సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. నాయకులు నరేష్, రాంసింగ్, రవి తదితరులు ఉన్నారు.

గ్యాస్ ధర తగ్గించడం బూటకం

నిజామాబాద్‌అర్బన్: పీఎం మోదీ గ్యాస్ ధరలు తగ్గించడం బూటకమని కార్మిక సంఘం జిల్లా అధ్యక్షురాలు విజయలక్ష్మి అన్నారు. నగరంలోని తన నివాసంలో గురువారం ఆమె ప్రధాని బొమ్మకు గ్యాస్‌సిలిండర్‌తో పువ్వులు పెట్టి, రాఖీ కట్టి నిరసన తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రధాని బూటకపు హామీలు ఇస్తున్నారని అన్నారు. మోదీ ప్రజావ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. సంఘ ప్రతినిధులు సునీత, అనిత, సుజాత, జానీబాయ్, యాదగిరి పాల్గొన్నారు.

వేంకటేశ్వర స్వామి ఆలయం ప్రారంభం

పెర్కిట్(ఆర్మూర్): ఆలూర్ మండల కేంద్రంలో గురువారం శ్రావణ పూర్ణిమను పురస్కరించుకుని వేంకటేశ్వర స్వామి ఆలయాన్ని ప్రారంభించారు. ఇటీవల వీడీసీ ఆధ్వర్యంలో ఆలయాన్ని పునర్నిర్మించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య ఆలయాన్ని ప్రారంభించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	61,150	వెండి (కిలో)	78,500
22 క్యారెట్స్	56,340		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు	డ్రెస్డ్	180
	(కిలోకు)	లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	750

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	12	25	గాజరుగడ్డ	40	60
బెండకాయ	15	30	పచ్చిమిర్చి	30	50
బీరకాయ	30	50	దోసకాయ	20	40
దొండకాయ	25	50	ఆలుగడ్డ	16	30
బీర్నీసుకాయ	50	70	గోబిగడ్డ	15	30
కాకరకాయ	20	40	గోబిపువ్వు	30	50
వంకాయ	30	50	బీట్‌రూట్	35	50
పాలకూర	30	50	కరివేపాకు	40	60
మెంతికూర	40	60	చామగడ్డ	30	50
కొత్తిమీర	20	40	గోరుచిక్కుడు	30	50
పుదీనా	40	60	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	50	70			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	ఖుషి - 10.05, 1.15, 4.25, 7.40, 10.30(రాత్రి)
స్క్రీన్-2	బెదురులంక (తెలుగు) - 10.20 జైలర్ (తెలుగు) -1.15, 7.35
స్క్రీన్-3	బెదురులంక(తెలుగు)-10.40,4.30 బాయ్స్ హాస్టల్ -1.40,7.20,10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	ఖుషి (తెలుగు) - 12.00, 3.25, 6.50, 10.15 (రా)
స్క్రీన్-2	ఖుషి (తెలుగు)- 11.15, 2.40, 6.05, 10.00
స్క్రీన్-3	జైలర్ (తెలుగు) - 10.35, 7.00 బెదురులంక-2012 - 10.25
స్క్రీన్-4	ఖుషి (తెలుగు) - 10.05 బాయ్స్ హాస్టల్(తెలుగు)- 1.30 డ్రీమ్ గర్ల్-2 (హిందీ) - 7.30 గదర్-2 (హిందీ) - 10.30
దేవి	ఖుషి
నటరాజ్	బెదురులంక (తెలుగు)
లలితామహల్	కింగ్ ఆఫ్ కొత్త (తెలుగు)
విజయ్	జైలర్(తెలుగు)